వృద్ధుల ముఖాల్లో సంతోషమే జగనన్న ఆకాంక్ష

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ముఖాల్లో చిరునవ్వు, సంతోషం చూడాలన్నదే సీఎం జగనన్న ఆకాంక్ష అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. మండలంలో కొత్తగా మంజూరైన 151 పింఛన్లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రతి నెల రూ.3 వేలు పింఛన్ ఇవ్వడం జగనన్నకే సాధ్యమన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో రెండేళ్ల పాటు కరోనా కష్ట కాలం ఉన్నప్పటికి రూ.3.65 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఇంత పెద్ద మొత్తం ఏ సీఎం ఇవ్వలేదన్నారు. టీడీపీ నాయకులు డ్రామాలు ఆడుతూ వస్తున్నారని, వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. డ్వాక్రా, రైతు, బంగారు రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు వెబ్‌సైట్ నుంచి మెనిఫెస్టోనే మాయం చేశారని, అలాంటి వారిని నమ్మవద్దన్నారు. నాడు–నేడు ద్వారా విద్య, వైద్య, వ్యవసాయ రంగాలను ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేశారన్నారు. జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం వస్తే వారికి గెస్ట్ హౌస్‌లుగా సచివాలయాలు మారుతాయని ఎద్దేవా చేశారు. ఓటు అనేది మీ హక్కు అని, మీకు విజ్ఞత ఉందని, మీ ఇంటి వద్దకే రేషన్, పింఛన్, సర్టిఫికెట్లు అన్ని తెస్తున్న జగనన్నకే ఓటు వేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పుల్లారెడ్డి, ఎంపీపీ భారతి, వైఎస్సార్ సీపీ నాయకులు గంగాధర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, ఎం. శ్రీనివాసరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, దేవదానం, రామసుబ్బారెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కమలాపురంలో పింఛన్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


ముద్దనూరులో పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ వలంటీర్ల ద్వారా ఇంటివద్దకే పింఛను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జగనన్నకు ఓటువేసి మరోసారి ముఖ్యమంత్రిగా ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, వైస్ ఎంపీపీలు రేణుక, పుష్పలత, ఎంపీటీసీ సభ్యులు ఇంద్రాణి, కళావతి, ఎంపీడీపీ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలోని గ్రామసచివాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పంఛన్లను పంపిణీ చేసి మాట్లాడారు. అర్హత ఉంటే ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి దరఖాస్తు చేసి పింఛన్లు మంజూరు చేయిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్నా కూడా జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే అప్పుడు ఓకే చేసేవాళ్లన్నారు రాబోయే ఎన్నికల్లో తప్పుడు హామీలు చెప్పి ఓట్లు వేయించుకోవడానికి వస్తారు జాగ్రత్త అన్నారు.


చక్రాయపేటలో పింఛన్లను పంపిణీ చేస్తున్న వైఎస్ కొండారెడ్డి

గండికోట జలాశయంలో చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే :

2023–24 సంవత్సరంలో మిషన్ పింగర్ లింగ్స్ పథకం ద్వారా ఉచితంగా 4.50 లక్షల చేపపిల్లలను గండికోట జలాశయంలో ఎమ్మెల్యే శుక్రవారం వదిలారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగప్రసాద్, జెడ్పీటీసీ ఎద్దుభారతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు విజయ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : స్థానిక శ్రీవేంకటేశ్వర రాచరాయ స్వామి ఆలయాల కల్యాణ మండపంలో శుక్రవారం వృద్ధాప్య పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్టీలతో పనిలేకుండా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగనన్నదే అన్నారు. మండల వ్యాప్తంగా కొత్తగా 101 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన వారు ఉంటే వలంటీర్లు వారిని గుర్తించి దరఖాస్తు చేయించి పింఛన్ వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, బ్రాంహణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాదరావు, మండల ఉపాధ్యక్షుడు గఫూర్, సర్పంచులు హర్షాద్, కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, లక్షుమయ్య, నరసింహులు, ఎంపీటీసీ శాంతమ్మ, ఎంపీడీవో శివారెడ్డి, ఈవోపీఆర్‌డీ గంగులయ్య పార్టీ నేతలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సరస్వతిదేవి అలంకారంలో వాసవీమాత



వేంపల్లె : స్థానిక మెయిన్ బజార్‌లోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాస మూడవ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇ.ప్రసాద్‌శర్మ నేతృత్వంలో వాసవీ మాతకు సరస్వతిదేవి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆర్.సురేంద్ర తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షుడు జి.హరికృష్ణ, శ్రీవాసవీ కల్యాణ మండపం అధ్యక్షుడు కామిశెట్టి సతీష్, ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డు ఉన్న వారందరికి పనులు కల్పిస్తాం


ఏపీఓగా పార్థ సారధి

కమలాపురం : మండల ఉపాధిహామీ పథకం జాబ్ కార్డు కలిగి పని అభ్యర్థన పెట్టుకున్న వారందరికి పనులు కల్పిస్తామని ఏపీఓ పార్థసారధి తెలిపారు. శుక్రవారం ఆయన వీఎన్‌పల్లె నుంచి కమలాపురంకు బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూలీలకు పనులు కల్పించి మండలాన్ని అగ్ర భాగాన నిలబెడతానన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎర్రగుంట్ల : స్థానిక వలసపల్లి రోడ్డులోని షాదిఖానా వద్ద వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఎం. హర్షవర్ధన్ రెడ్డిలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహిద్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గురుసాయి దత్త, ఉపాధ్యక్షులు బి శ్రీకాంత్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి

వేముల : ఈనెల 7వ తేదీ ఆదివారం కడప జిల్లా ఖాజీపేటలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏపీ పత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పత్ర సంక్షేమ సంఘ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపోతుల హనుమంతురాయుడు, గౌరవాధ్యక్షుడు చిన్న ఆంజనేయులు, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా సభ్యుల ఎన్నిక జరుగుతుందన్నారు. సమావేశానికి ప్రతి ఒక్క పత్ర కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట


రూ.2.50 లక్షల నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎర్రగుంట్ల : మైనార్టీల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని షాధిఖానా కమ్యూనిటీ హాల్ పెయింటింగ్స్ పనులకు రూ.2.50 లక్షల నగదను మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డితో కలసి ఆయన ముస్లీం మైనార్టీలకు అందజేసి మాట్లాడారు. షాదిఖానులో అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కరీముల్లా, కౌన్సిలర్లు, ముస్లీం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధర కంటే అధిక ధర చెల్లిస్తాం


మాట్లాడుతున్న ఆర్‌డీఓ మధుసూదన్

కమలాపురం : రోడ్డు నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ప్రభుత్వ ధర కంటే అధిక ధర చెల్లిస్తామని కడప ఆర్‌డీఓ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూ బాధితులతో ఆర్‌డీఓ సమావేశం నిర్వహించారు. 13 ఏళ్ల క్రితం కమలాపురం–అయ్యవారిపల్లె, వయా పెద్దచెప్పలి రహదారి నిర్మించారు. ఆ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆర్‌డీఓ మాట్లాడారు. సెంటు ధర రూ.4500గా నిర్ణయించామని, ఇది ప్రభుత్వ ధర కంటే ఎక్కువేనన్నారు. ఏళ్ల గడిచాయని, కనీసం రూ.10వేలైనా ఇవ్వాలని బాధిత రైతులు ఆర్‌డీఓ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌తో మాట్లాడి రూ.5వేలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో బాధిత రైతులు ఇచ్చేదేదో త్వరగా ఇవ్వాలని, న్యాయమైన ధర ఇచ్చి ఆదుకోవాలన్నారు. తహసీల్దార్ సరస్వతి, రైతులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

సింహాద్రిపురం : మండలంలోని బిదినంచర్ల చెరువుకట్ట సుందరీకరణ పనులను దాదాపు రూ.1.76 కోట్ల వ్యయంతో పనులు చేపట్టి పూర్తి కానున్న నేపథ్యంలో శుక్రవారం పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. అలాగే కట్టమీద విద్యుద్దీకరణ బలుపులు, గ్రీన్ జిమ్ము వంటి పనులకు గ్రీనరీ డిపార్ట్‌మెంట్ అధికారులు ఆయన వెంట వచ్చి పరిశీలించారు. త్వరలోనే బిదినంచర్ల చెరువుకట్ట సుందరీకరణ పనులు పూర్తవుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఝాన్సీరాణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి నివాళులు


ఓబులేసుకు నివాళులర్పిస్తున్న ప్రసాద్‌రెడ్డి

కమలాపురం : మండలంలోని కంచన్నగారిపల్లెకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కె.ఓబులేసు(80)కు హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి నివాళులర్పించారు. ఓబులేసు కమలాపురం మండలంలోని పలు మండలాల్లో ఉపాధ్యాయునిగా పని చేయడంతో పాటు నవోదయ, ఏపీ రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ నిస్తూ పదుల సంఖ్యలో విద్యార్థులను ఉన్నత స్థానాల్లో ఉండేలా తీర్చిదిద్దారు. ఆయన గురువారం సాయంత్రం వయోభారంతో మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఉపాధి పనుల ప్రయోజనాలు వివరించండి


మాట్లాడుతున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల టౌన్ : విద్యార్థులు, నేటి యువత సురభి నాటక ప్రదర్శనలను తిలకించి నాటి వైభవం గురించి తెలుసుకోవాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన ఉపాధి పనులపై డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డితో కలిసి అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం చేపడుతున్న ఉపాధి పనులు, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఆయన ఉపాధి పని దినాలు, చేయబోయే పనుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, ఏపీడీలు, ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే సురభి నాటకానికి ప్రత్యేక స్థానం ఉంది :

దేశంలోనే చక్రాయపేట సురభి నాటకానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని.. అలాంటి కళారూపాన్ని ఆదరణ తగ్గినా కళారాధకుల హృదయాలలో వీటికి ప్రత్యేక గుర్తింపు ఉందని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీనుంచి 18వ తేదీవరకు పట్టణంలోని రాణితోపు(పారెస్ట్ రివర్ ఫ్రంట్)లో సురభి నాటకాన్ని ప్రదర్శించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. నేటి తరానికి సురభి నాటక రంగం గురించి పెద్దగా తెలియకపోవచ్చునని.. విద్యార్థులు, నేటి యువత సురభి నాటక ప్రదర్శనలను తిలకించి నాటి వైభవం గురించి తెలుసుకోవాలన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు


మాట్లాడుతున్న ఎంపీడీఓ దివిజ సంపతి

వేంపల్లె : గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు ఎంపీడీఓ దివిజ సంపతి తెలిపారు. శుక్రవారం అందుకు సంబంధించిన ఎంపీటీసీలు, వార్డు మెంబర్లతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు వార్డు పరిధిలో ఉన్న డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలపై వారు చర్చించారు. అలాగే 2023 నుంచి 2024 మార్చి వరకు ఏమేమి అభివృద్ధి చేశాం.. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్న వాటిపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. 2024 మార్చి నుంచి 2025 మార్చి వరకు ఏ ఏ అభివృద్ధి చెందుతుందని.. అందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. అందుకు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు అందరి సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి, ఈఓపీఆర్డీ మ ల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నెముక, నరాలు, తిమ్మిర్లు, వంటి, ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుండి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హరిత సరిగా నిద్ర లేకపోవడం, ముందులాగా పనిచేయలేకపోవడం, తలనొప్పి, ఆందోళనగా ఉండటం, టెన్షన్, దడ, చమటలు పట్టడం, భయంగా ఉండటం, ఆలోచనలు అదుపులో లేకపోవడం, మతి మరుపు, కుటుంబ కలహాలు, లైంగిక సమస్యలు తదితర సమస్యలకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

రెండో దశకు ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీలు


క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వివిధ క్రీడలలో సత్తా చాటుకుని రెండవ దశ ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీలకు ఎంపికయ్యారని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీలకు సంబంధించి సచివాలయ పరిధిలో ఆటలు మొదటి దశ ముగింపునకు చేరుకున్నాయి.రెండవ దశకు ఎంపికైన క్రీడాకారులను అభినందించి క్రీడా సామగ్రి, క్రీడా దుస్తులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలవల్ల ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఎంపికై రాణించేందుకు అవకాశం ఉందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి మండలస్థాయిలో రెండవ దశ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల రూరల్ : పట్టణంలోని నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ (న్యాక్), సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అసిస్టెంట్ సర్వేయర్ ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ ఇన్‌చార్జి ఆఫీసర్ యు.చెన్నకేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 90 రోజుల అసిస్టెంట్ సర్వేయర్ ఉచిత శిక్షణకు రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన ఆసక్తిగల యువతీ యువకులు దరఖాస్తులు చేసుకోవచ్చునని.. శిక్షణకు హాజరైన వారికి ఉచిత వసతి, భోజనం, శిక్షణకు కావాల్సిన స్టేషనరీ, షూ, యూనిఫాం ఉచితంగా అందిస్తామన్నారు. శిక్షణలో క్వాలిఫైడ్ అయిన సిబ్బందికి శిక్షణ సర్టిఫికెట్లను అందజేస్తారన్నారు. ఆసక్తిగల యువతీ యువకులు 18ఏళ్ల నుంచి 34 ఏళ్ల వయస్సు గల వారై ఉండి డిప్లమో, బీటెక్, డిగ్రీ, పీజీ చదివిన వారు అర్హులన్నారు. తమ వెంట ఆధార్, రేషన్, ఉపాధి హామీ కార్డులతోపాటు నాలుగు కలర్ పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలను తీసుకరావాలన్నారు. మరిన్ని వివరాలకు 9885331972, 9985142155 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని 10వ వార్డులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.సుదీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు పాల్గొంటారని ఆ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

నిత్యావసర సరకులు పంపిణీ


దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న వైఎస్ మధురెడ్డి

పులివెందుల టౌన్ : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవరుచుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మధురెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ చిన్నప్పలు తెలిపారు. అంధుల లిపి ప్రదాత లూయి బ్రెయిలీ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక వికలాంగుల కమ్యూనిటీ కార్యాలయంలో శుక్రవారం ఇండియన్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అందించిన నిత్యావసర సరుకులను వారు అందించి మాట్లాడారు. అనంతరం లూయి బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

పెద్దముడియం : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని ఎన్.కొట్టాలపల్లెలో అధికారులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తూ, సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేశారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి నోచుకోని ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో బి.నారాయణరెడ్డి, సురేంద్రనాథరెడ్డి, అమృత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, దస్తగిరి, బి.ఎస్ రెడ్డి, వంశీధర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, గోన రవి, కుప్పిరెడ్డి రమణారెడ్డి, మండలస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: జిల్లాలోని ఎర్రగుంట్లలో శనివారం జరిగే ఏపీ రైతు సంఘం 18వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు టి. మనోహర్‌రెడ్డి కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

జమ్మలమడుగు : మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంలు గురుకుమార్, వెంకటసుబ్బయ్యలు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య భవనంలో మహిళలకు లక్షాధికారిని చేయడమే లక్ష్యంగా పథకంపైన గ్రామస్థాయిలోని వీపీవోలకు, మండల సమాఖ్య సభ్యులతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ పథకం ద్వారా ప్రతి సభ్యురాలు కనీసం రెండు నుంచి మూడు జీవనోపాదుల కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

రోగులకు అందుబాటులో ఉండండి


మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కమలాపురం : స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందితో వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. పేద ప్రజలు రోగాలు బారిన పడితే ఇబ్బందులు పడకూడదన్నదే సీఎం జగనన్న ఆశయం అన్నారు. అలాగే ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చి కోట్లు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించి అన్ని వసతులు కల్పించారన్నారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావడంలేదని, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. మరో సారి ఇలా జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఇంటి చెంతకే వైద్యం అందించడంతో పాటు ఆరోగ్య శ్రీ లిమిట్‌ను రూ. 25 లక్షలకు పెంచిన ఈ తరుణంలో మీరు రోగుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇక నుంచి రోగులకు నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సునీల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఐకమత్యంతో సమస్యల పరిష్కారం


నూతన కార్యవర్గంతో ఏపీ ఎన్‌జీఓ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు

పులివెందుల రూరల్ : ఐక్యమత్యంతోనే ఎన్‌జీఓ సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరించుకుందామని ఏపీ ఎన్‌జీఓ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్‌యాదవ్, ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఏపీ ఎన్‌జీఓ సంఘ కార్యాలయంలో ఏపీ ఎన్‌జీఓ తాలుకా ఎన్నికలను ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి పి.నిత్యపూజయ్య, సహాయ ఎన్నికల అధికారి టి.శ్రీనివాసులు తెలిపారు. ఏపీఎన్‌జీఓ సంఘ తాలుకా అధ్యక్షుడిగా గజ్జెల జగన్నాథరెడ్డి, ఆ సంఘ కార్యదర్శిగా జి.ప్రసాద్, కోశాధికారిగా రామ గంగాధర యాదవ్, ఆసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుకుమార్, ప్రభుకుమార్, శంకరయ్య, సుబ్బయ్య, బాలకృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా విక్టర్, ఎస్.ఆర్.వెంకటరెడ్డి, ఎ.అభిలాష్‌రెడ్డి, సరళ, ఇన్యూముల్, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఎన్‌జీఓ సంఘ జిల్లా కార్యదర్శి రవి కుమార్, సహా అధ్యక్షుడు టి.తిమ్మారెడ్డి, సభ్యులు గురుప్రసాద్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష


వల్లూరు : వైద్య సేవలందిస్తున్న వైద్య నిపుణులు


వేంపల్లెలో కిట్లను అందిస్తున్నకన్వీనర్, ఎంపీపీ

వల్లూరు : మండలంలోని పైడికాలువ గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పైడికాలువ గ్రామంలోని ఆర్‌సీఎం ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 285 మందికి వైద్య సేవలను అందించారు. వైద్య నిపుణులు ఫణీంద్ర, అమానుల్లా, రబ్బానీ బేగంల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. 17 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత కార్యక్రమంలో కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో 9 మందికి మంజూరైన కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఎంపీడీవో జయశ్రీ,, తహసీల్దార్ శంకర్‌రావు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్ పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం స్పెషలిస్ట డాక్టర్లు వివిధ రకాల జబ్బులకు సంబంధించి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివిజ సంపతి, ఈఓపీఆర్డీ మల్లికార్జునరెడ్డి, ఏఓ సోమశేఖరరెడ్డి, డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.